# స్వీట్ నథింగ్స్

అడల్ట్స్ ఓన్లీ!

సూరేపల్లి విజయ

అగరొత్తుల పరిమళం ఆ గదిని ఆహ్లాదపరుస్తుంటే మల్లెల సౌరభాలు ఆ పందిరి మంచానికి మకుటాయమానంగా నిలిచాయి. పాలు దంపతుల పెదవుల మాధుర్యానికి అంకితమవ్వడానికి సిద్ధపడుతుంటే స్వీట్స్ సిగ్గులొలుకుతూ ఉన్నాయి. వీటన్నింటి మధ్య మంగతాయారు తన పద్ధెనిమిదేళ్ళ పరువాన్ని అతి జాగ్రత్తగా పట్టుబట్టలతో చుట్టచుట్టి ముగ్ధ మనోహరంగా కూర్చుంది.

ఆ అందాల హక్కుదారుడు మన్మధరావు బిక్కచచ్చి నిలబడిపోయాడు. వాళ్ళిద్దరి మధ్య సిగ్గుపొరలు కరిగి శృంగారపు మొగ్గలు తొడగడానికి ఆయత్తమైన శోభన రాత్రి అది.

మన్మధరావు తన భార్య ప్లస్ మరదలు అయిన మంగతాయారు వైపుచూస్తూ గుటకలు మింగుతున్నాడు.

భార్య వంటిమీద చేయి వేయబోయి అసంకల్పిత ప్రతీకార చర్యలా ఆగిపోయాడు.

గత రెండు రాత్రుల అనుభవం అతడ్ని నియంత్రిస్తోంది.

★★★

ఫస్ట్‌నైట్!

మన్మధరావు మంగతాయారు వైపుచూసి గుటకలు మింగడం మొదలెట్టాడు.

ఎంత అందంగా వుంది. ఆ కళ్ళు, ఆ ముక్కు, సున్నాలా గుండ్రంగా చుట్టిన ఆ ఎర్రటి పెధాలు. అలాగే ఆమెపై వాలి ఆ నడుం వంపులో తలపెట్టి అక్కడి పుట్టుమచ్చను ముద్దెట్టుకోవాలనిపించింది.

మంగతాయారు అంధమంతా ఆ నడుం దగ్గర వున్న అందమైన మడతల్లోనే వుంటుందనిపిస్తుంది. అప్రయత్నంగా ఇంత అందమైన తన మరదలికి మంగతాయారు అని పేరు పెట్టినందుకు అత్తమామల మీద పీకల్దాకా కోపమొచ్చింది. ఏ నగ్మా అనో, సౌందర్య అనో పెట్టొచ్చుగా! చచ్చి ఏ లోకాన వున్నారో! ఛ...అనుకున్నాడు.

''బావా! ఏంటి ఆలోచిస్తున్నా వు?'' ముద్దుగా అడిగింది మంగతాయారు.


ఆలోచనల్లో నుండి బయటకొచ్చి మంగతాయారు దగ్గరకెళ్ళి భుజంమీద చేయేశాడు.

''బావే కదా పోన్లే పాపం'' అన్నట్టు వూర్కుంది.

హమ్మయ్య అని వూపిరి పీల్చుకుని ఆ చేయిని కంఠం దగ్గరకి చేర్చాడు. మళ్ళీ మన బావే అదిగాక ఇప్పుడు మొగుడు కూడా కదా అని మళ్ళీ ఊర్కుంది.

అతడి నరాలు జివ్వుమన్నాయి.

మంగతాయారు మాత్రం కెవ్వుమంది.



ఆమె కేకతో హడిలి చచ్చి చేయి దిలే సాడు మన్మధరావు.

''ఏమైంది తాయారూ?'' అ ్డు భయంగా.

''నువ్వు...అక్కడ చేయెం ుకే శావు?'' అడిగింది కోపంగా ఏడు గొం తుతో.

''వేస్తే తప్పేమిటి?'' అర్ధంకాక అడి గాడు మన్మధరావు.

''ఛీ...పాడు...బామ్మ చెప్పింది. ాం టివన్నీ చెడ్డ మగవాళ్లే చేస్తారట.''

తల గోడకేసి బాదుకోవాలన్నంత ోప మొచ్చింది.

''నేను చెడ్డ మగవాడ్ని కాదు. కు తాళికట్టిన భర్త, మొగవాడ్ని'' క ాగా చెప్పాడు.

''అయితే మాత్రం బామ్మ ఏం చెప్పిందో తెలుసా? కొంగు నిండుగా ప్పు కోవాలని చెప్పింది. ఆ తర్వాతేమో ఒ డ్డ కిందకి చీర కడితే అందరూ ఆశగా చ స్తా రట. ఇంకా బోల్డు చెప్పింది'' అమ యు కంగా చెప్పుకుపోతోంది.

మంగతాయారు మొదట్నుంచి ల్లె టూరి వాతావరణంలో పెరిగింది. చ వు కోలేదు. చిన్నప్పుడే తల్లిదండ్రులు చని ోతే బామ్మే చాలా పద్ధతిగా పెంచింది. ని క్నాస్త చాదస్తాన్ని జోడించింది. వయస రో ప్రేమలో పడకుండా మగాళ్ళతో ఎలా ద లాలో ముందు జాగ్రత్తలు చెప్పింది.

బామ్మ మాటే వేదవాక్కు మం తా యారుకు. మనవరాలికి పెళ్లి చేసి ళ్ళ మొదటి రాత్రి రోజే కాశీకెళ్లి మొ క్క తీర్చుకు వస్తానని వెళ్ళింది బామ్మ.

''చూడు మంగతాయారూ! బా మ్మ పరాయి మగాళ్ళ గురించి చెప్పింది. నేన నీ సొంత మగాడ్ని'' అనునయంగా అని గ్గ రకు రాబోయాడు.

మళ్లీ కెవ్వుమంది. ఈసారి ఎగిరి అ త దూరంలో పడ్డాడు మన్మధరావు.

ఎదురుగా వూరిస్తూ దూరంగా ంచుతున్న తన భార్యను చూస్తూ ఏం చేయాలో అర్ధంకాక తల పట్టుకున్నాడు

మంగతాయారుకు బావంటే ప్రేమే! ొద్దిగా జాలేసింది.

''బావా! కోపమొచ్చిందా?'' అడిగి ి అతని తలమీద చేయేసి.

ఏడ్వాలో నవ్వాలో అర్ధంకాలేదు.

''అదిగో ఎక్కడో చూస్తున్నావు'' అ ది నిండా కొంగు కప్పుకుం ా.

తల కిందకి వాల్చేసాడు మన్మధరా నిస్సహాయంగా.

''అదిగో మళ్లీ కిందకి చూస్తున్నావు' అంటూ చీరను పైకి లాక్కు ది.

పందిరి మంచానికేసి తల బాదుకో లన్న కోరిక బలంగా కలిగిం మన్మధరా వుకు. అయినా చివరి ప్రయత్నంగా ''అ కాదు తాయారూ! నేను నీ ావను. పైగా ఇప్పుడు నేను నీకు భర్తను. ఇది మన శ నం రాత్రి. మనం కలిసి హా ుగా వుంటే మంచి పిల్లలు పుడతారు. నీలాంటి అం ైన పాప పుడుతుంది'' అని ఆశగా ఆమె రియాక్షన్ కోసం ఎదురు చూసాడు.

''అలాగే హాయిగా వుందాం!'' బుద్ధిగా అంది.

''మరి మనం హాయిగా ఉండాలంటే నీ ఒంటిమీద ఈ బట్టలన్నీ ఎందుకు?'' అనునయంగా అన్నాడు.

''బట్టలుంటే పిల్లలు పుట్టరా?'' మరింత అమాయకంగా అడిగింది.

ఏడ్వలేక నవ్వుతూ అవునని తలాడించాడు.

''మరి బామ్మ అలా నాతో చెప్పలేదే'' అని తనలోతానే గొణుక్కుంది.

''నేను నీ భర్తనుకదా. నా ముందు సిగ్గెందుకు? నా మాట వినవా. ఈ ఒక్క చీర తీయి చాలు'' మెల్లగా ఆమెను మాటల్లో పెట్టాడు.

బావంటే ప్రేమ. పైగా తన భర్త అని సమాధానపడి ''నువ్వు చూడొద్దు. కళ్ళు మూసుకో'' అంది.

కళ్ళు మూసుకున్నాడు.

రెండు నిముషాల తరువాత ''కళ్ళు తెరువు బావా!'' అంది మంగతాయారు.

కళ్ళు తెరిచిన మన్మధరావు ఫ్యాన్‌కు ఉరేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చాడు.

చీర విప్పి కింద పడేసి బెడ్‌షీట్ నిండుగా చుట్టుకుంది.

''బెడ్‌షీట్ ఎందుకు? ఆ మాత్రం దానికి చీర విప్పడం ఎందుకు?'' కోపంగా అన్నాడు.

ఆమెను ఒప్పించేసరికి అర్ధరాత్రి పన్నెండయింది. లంగా, బ్లౌజ్‌లో వుంది.

''ప్లీజ్ మంగతాయారూ! నేనంటే నీకు ప్రేమే కదా. ఇప్పుడు ఇవి కూడా విప్పేసి ఎంచక్కా నైటీ వేసుకో'' బ్రతిమిలాడుతూ అన్నాడు.

''హమ్మో...నైటీనా? ఛీ..అవ్వన్నీ చెడ్డ ఆడవాళ్ళు వేసుకుంటారు'' అంది బామ్మ మాటలను గుర్తు చేసుకుంటూ.

తల పట్టుకున్నాడు మన్మధరావు.

బావను చూస్తే జాలేసింది మంగతాయారుకు.

''సరే. అటు తిరుగు బావా. ఇదిగో చెబుతున్నా మరి నువ్వు నన్నేం చేయొద్దు. బుద్ధిగా వుండాలి'' అంది.

ఏడుపు మొహంతో అలాగే అన్నట్లు తలూపాడు.

మళ్లీ ఓ పదినిముషాలు కళ్ళు మూసుకున్నాడు. పదకొండవ నిముషం అప్సరసలా దర్శనమిచ్చింది నైటీలో మంగతాయారు.

''బావా! ఇప్పుడు మనకు పిల్లలు పుడతారా?''

''ఆ నైటీ తీసి లైటు తీసి మనం పడుకుంటే'' మనసులో అనుకున్నాడు ధైర్యంచేసి పైకి అనలేక.

అటు తిరిగి పడుకుంది మంగతాయారు.

ఓ పదినిముషాలయ్యాక మెల్లగా మంగతాయారు నిద్రలోకి జారుకుంది. ఇదే ఛాన్సనుకుని మెల్లగా ఆమె పక్కనే చేరాడు. తెల్లని పాదాలు చూస్తుంటే ముద్దేసింది.

## వేడిగా వుంటే అబ్బాయి... చల్లగా వుంటే అమ్మాయి

జెనటికల్‌గా 'ెక్స్ ఎక్స్' క్రోమోజోమ్స్ అయితే అమ్మాయి, 'ఎక్స్ వై' క్రోమోజోమ్స్ అయితే అబ్బాయి పుట్టడం జరుగుతుందని మనకు తెల్సిన విషయమే. అయితే అలెగ్జాండర్ లెర్చెల్ అనే జర్మనీ సైంటిస్టు విచిత్రమైన విషయాన్ని చెబుతున్నాడు. వాతావరణం వేడిగావున్న కాలంలో అంటే ఏప్రిల్-జూన్ నెలల్లో ెక్కువమంది అబ్బాయిలు, వాతావరణం చల్లగా వుండే కాలం అంటే అక్టోబర్-జనవరి నెలల్లో ఎక్కువమంది అమ్మాయిలు పుడుతున్నారట.



1946-1995 సంవత్సరాల మధ్యకాలం అంటే నలభై తొమ్మిది సంవత్సరాల కాలంలో జరిగిన జననాల రికార్డులను బట్టి చూస్తే వాతావరణాన్నిబట్టే సెక్స్ రేషియో నిర్ధారణ అవుతుందని తెలుస్తుంది. ప్రయోగశాలలో ఎలుకలు, గబ్బిలాలమీద చేసిన రీసెర్చ్‌బట్టి వాతావరణం ఎంతో ప్రభావాన్ని చూపిస్తుందని తెలుస్తుంది. వేసవికాలంలో స్పెర్మ్‌లో వుండే 'ఎక్స్' క్రోమోజోములు 'వై' క్రోమోజోముల కంటే ఎక్కువగా డామేజీ కావడం కారణంగా వేసవికాలంలో ఎక్కువమంది అబ్బాయిలు పుడుతున్నారట.

భవిష్యత్తులో గ్లోబల్ వార్మింగ్ కారణంగా పుట్టబోయే వాళ్ళు ఎక్కువమంది అబ్బాయిలుగా ఉంటారట. ఈ టెంపరేచర్ సిద్ధాంతంతోపాటు వేడిగా వున్న సమయంలో ఎక్కువసార్లు సెక్స్‌లో పాల్గొనడం, స్పెర్మ్‌లోవుండే 'వై' క్రోమోజోమ్ 'ఎక్స్' క్రోమోజోమ్‌కంటే వేగంగా అండాశయం వైపుగా ప్రయాణం చేయడం కారణంగా ఎక్కువగా అబ్బాయిలు పుడుతున్నారు. ఈ పరిశోధనంతా జరిగింది జర్మనీలో, ఇండియాలో కాదు. అయినా ఇండియాలో కూడా ఎక్కువమంది అబ్బాయిలు పుట్టడానికి కారణం మనందరికీ తెల్సిందే, గర్భంలో వుండగానే స్త్రీ పిండాల్ని నిర్దాక్షిణ్యంగా హత్య చేయడం.

**-ఆదెళ్ళ**

చప్పుడు చేయకుండా ఆమె పాదా ు ముద్దెట్టుకున్నాడు. మెల్లగా నైటీని పైకి జరి పాడు. అంతే! మంగతాయారు పై కేకతో ఒక తన్ను తన్నింది. ందిరి మంచానికి పదిగజాల దూరంలో పడ్డాడు మన ధరావు.

తెల్లారి కోడికూత విని లేచాడు తను నేలమీద పడుకుని వున్నాడు. తన కాళ్ళు నొక్కుతూ మంగతాయారు ఒబీడి ుంట్‌గా.

★★★

అదీ మొదటి రాత్రి విశేషం.

రెండవ రాత్రి కూడా డిటోనే.

ఛాదస్తపు భార్యకు ఎలా నచ్చచె ్పలా, తన శోభనం ఎలా జరుపుకోవాలో అర్థం కావడంలేదు. పైగా మన్మధరావుక జాతకాల మీద పిచ్చి నమ్మకం.

మన్మధరావుకు ఏకైక దిక్కు తా య్య. అతనే ఇది మంచి ముహూర్తం అని పెట్టించాడు. కోయవాడు కూడా చెప్పా ట. దంపతులు గడిపే ఈ మూడు రాత్రులూ మంచి ముహూర్తాలట. ఈ మూడ రాత్రుల్లో దంపతులు కలిస్తే ండంటి మగబిడ్డ పుట్టడమే కాక ఆ బిడ్డ గొప్పవా వుతాడట. ఒకవేళ దంపతులు ఈ మూడు రాత్రులూ గడపకపోతే జీవితాంతం ఏదో లోపం వెన్నాడుతూ వుంటుందట.

ఛాదస్తాలను నూరిపోసి తన ంగతాయారును ఈ విధంగా తయారు చేసిన బామ్మమీద పీకల్దాకా కోపమొచ్చి ది. ఇప్పటికే తాతయ్య తని అదో విధంగా చూస్తూ తన శీలాన్ని శంకిస్తున్నాడ మరోప్రక్క కోయవాడి మాటలు భయపెడుతున్నాయి. ఇంకోపక్క మంగతాయా ు ససేమిరా అంటూ భీష్మించు కూర్చుంది.

కింకర్తవ్యమ్?

సామ భేద దాన దండోపాయా ు...ఫ్లాష్‌లా ఓ ఐడియా మెరిసింది.

★★★

థర్డ్ నైట్!

గత రెండు రాత్రుల్లా కాక వ ాడో రాత్రి బుద్ధిగా కూర్చున్న మొగుడుగారిని చూస్తే జాలేసింది మంగతాయారు ు.

కానీ అలా అని తను అడ్వాన్స్ పోతే బామ్మ చెప్పిన మాటలు ఏం కావాలి? అదీ ఆమె బుర్రకు తట్టిన అమాయకమై ప్రశ్న.

''బావా! కోపమొచ్చిందా?'' ంది బావ దగ్గరకు వచ్చి.

''లేదు. కానీ నాకోసం ఏమైనా చేస్తావా తాయారూ?''

''చెప్పు బావా! నా శీలాన్ని ఏ చేయనంటే'' అమాయకంగా అంది.

కాశీకి వెళ్లిన మీ బామ్మ తిరిగ ానీ చెబుతా...మనసులో కసిగా అనుకుని పైకి మాత్రం ''మనం దొంగా పోలీస్ ట ఆడుకుందాం. నేను నీ కాళ్ళు చేతులు మంచానికి కట్టేస్తాను. నువ్వు తెంచుకోవా . నువ్వు గెలిస్తే నువ్వు చెప్పినట్టు నేను వింటాను. నేను గెలిస్తే నేను చెప్పినట్టు నువ్వు నాలి'' అన్నాడు.

''హమ్మో...అలా వద్దు. నువ్వు ఏదో చేస్తావు. నేనే కట్లు తెంచుకుంటా!'' అంది.

తల కొట్టుకోవాలన్న కోరికను బలవంతాన అణుచుకుని ''ఓకే అయితే నీ చీర ఇటివ్వు.''

''హమ్మో! అదెందుకు?''

''చీరతోనే కట్టేయాలి.''

అయిష్టంగా వంటిమీద చీర తీసి ఇచ్చింది. అయిదంటే అయిదు నిముషాల్లో మంచానికి ఆమె చేతులు కాళ్ళు కట్టేసాడు.

దేవుడా! తప్పనిసరి పరిస్థితుల్లో సామ భేద దాన దండోపాయాల్లో నా భార్యమీద చివరిది ప్రయోగిస్తున్నాను. మా దంపతులను ఆశీర్వదించు స్వామీ! మనసులో వేడుకున్నాడు.

ఎంత అందంగా వుంది. అందమైన పాలరాతి విగ్రహంలా, అజంతా శిల్పంలా.

''బావా! ఎటో చూస్తున్నావు'' అంది బావ చూపులు తన శరీరాన్ని గుచ్చి గుచ్చి చూడ్డం చూసి మంగతాయారు.

''ఏదీ నోరు తెరువు'' అన్నాడు ఓ లడ్డు చేతిలోకి తీసుకుని. నోరు తెరిచింది. లడ్డు నోట్లో కుక్కాడు.

'సారీ తాయారూ! నాకింతకన్నా గత్యంతరం లేదు. ఈ తప్పు నాది కాదు. మీ బామ్మది' మనసులో అనుకుని మంగతాయారు దగ్గరకు వచ్చాడు.

అరుద్దామంటే నోట్లో లడ్డు. పైగా కాళ్లు చేతులు కట్టేసాడు. అతని తల ఆమె హృదయ భాగాన్ని స్పృశించింది.

అతని పెదవులు ఆమె అణువణువునూ స్పృశిస్తున్నాయి. నడుము మడతల్లో వున్న బ్యూటీస్పాట్‌ను తనివితీరా ముద్దు పెట్టుకున్నాడు. ఆమె ఒంటిమీదున్నది దేవతా వస్త్రాలే.

ఆమె ప్రతిఘటన కొద్దిసేపే. ఆ తర్వాత అతనితో కయ్యం నెయ్యంగా మారింది.

కరెంట్ పోయింది.

కిటికీ తలుపులు తెరిచాడు.

చంద్రుడు వెన్నెలను పంపించాడు ఆ దంపతులకు తోడుగా.

వెన్నెల కిరణాలు ఆమె అందాలను చూడలేక సిగ్గుతో పరావర్తనం చెంది అతని కళ్లల్లో సంతృప్తిగా మారిపోతూ వాళ్లిద్దరిలో అపురూపమైన అనుభూతిని మేల్కొలిపింది.

★★★

కళ్ళు తెరిచి మంచం కింద కుప్పలా పడివున్న తన దుస్తులను చూసి ఆ తర్వాత తనవైపు చూసుకుంది.

ఆమె కాళ్ళు చేతులకు కట్లు లేవిప్పుడు. నోట్లో లడ్డు కరిగిపోయింది తీయగా ఆమె గొంతులోకి. సిగ్గుతో కెవ్వుమని కేకేసి తన బావ ప్లస్ భర్త అయిన మన్మధరావును దుప్పటిలో చుట్టుకుంది. సిగ్గు తెరలు తొలగిపోయాయి. చాదస్తపు పొరలు కరిగిపోయాయి. రాత్రి అనుభవం తాలూకు జ్ఞాపకాలు మనసు అరల్లో నిలిచిపోయాయి. కనురెప్పల మధ్య కన్నీటి మెరుపు ఆర్ద్రంగా మారి భర్త చుట్టూ అనురాగపు చేతులు లతలా అల్లుకుపోయాయి.

రాత్రి తాలూకు హాట్ రొమాన్స్ స్వీట్ నథింగ్స్‌గా మారి వాళ్ళిద్దరిని ఒకటి చేసింది. ★

## మ్యూజిక్ కండోమ్స్

సురక్షితమైన సెక్స్ కోసం కండోముల ప్రచారం ఎక్కువయ్యింది. కండోముల్లో రకరకాలైన కండోమ్స్ వస్తున్నాయి. ఆ కోవకి చెందేవే మ్యూజిక్ కండోమ్స్! ఓ రిటైర్డ్ జర్మన్ బిల్డింగ్ ఇంజనీర్ ేటిని రూపొందించాడు. చ్చ రొమాంటిక్ విషయం ఏమిటంటే, ఆయన వయస్సు ఎనభై సంవత్సరాలు.

ఓరోజు సాయంత్రం ఫ్రెండ్స్‌తో రెస్టారెంట్‌లో కూర్చుని వుండగా కార్ల్ ఎర్నెస్ట్ అనే ఈ వృద్ధ రసికుడికి మెరుపులా ఈ మ్యూజిక్ కండోమ్స్ గురించి ఐడియా ఫ్లాష్ అయ్యిందట. తన ఐడియా గురించి చెప్పగానే ఫ్రెండ్స్ అంతా పగలబడి నవ్వారట. వాన్ని ఛాలెంజిగా తీసుకుని సంవత్సరం పాటు శ్రమించి ఎర్నెస్ట్ చిట్టచివరకు ఈ మ్యూజిక్ కండోమ్ ను తయారుచేసి పేటెంట్ సంపాదించాడు.

ఈ మ్యూజికల్ కండోమ్ అన్ని సాధారణ కండోముల మాదిరిగానే వుంటుంది. అయితే కండోమ్ చివరన సూక్ష్మమైన సౌండ్ మాడ్యూల్ రబ్బరుఫోములో బిగించి వుంటుంది. ఈ కండోము ధరించినవారికి దాని విషయం తెలీదు. కేవలం సెక్స్‌లో మాత్రమే ఈ కండోమ్ నుంచి ఉత్తేజభరితమైన మ్యూజిక్ వస్తూవుంటుంది. ప్రస్తుతానికి ఇది ఇరవై నాలుగు రకాలైన మోడల్స్‌లో దొరుకుతుంది. మోడల్స్ సంఖ్య పెరగబోతోంది. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ వృద్ధ రసికుడే త్వరలో 'మాట్లాడే కండోమ్'ను తయారుచేసే కార్యక్రమంలో నిమగ్నుడై వున్నాడు! సరికొత్త మిలీనియం సంవత్సరంలోనన్నా ఇవి మనకు లభ్యం అవుతాయా అనుకుంటూ ఇండియాలోని రసికరాజులు ఈ కండోమ్స్ కోసం ఎదురుచూస్తున్నారు!

-ఆదెళ్ళ